**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .యస్. రవి కుమార్**

**సివిల్ మిస్లేనియస్ అప్పీల్ నెంబరు.117/2016**

**తీర్పు:**

సీనియర్ సివిల్ జడ్జి, జనగాం 27-01-2016న ఐ.ఏ.నెంబరు .537/2015 (ఒ.యస్.నెంబరు.89/2015)లో వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ అప్పీలు దాఖలైంది.

2. ప్రస్తుత అప్పీలు దారులు పైన చెప్పబడిన ఓ.ఎస్.నెం.89/2015 లో 3,4,5,6 ప్రతివాదులు జనగాం గ్రామంలోని సర్వే. నెంబరు.165లో ఎ.0-10 గుంటల విస్తీర్ణంలో ఉన్న భూమికి తను ఖచ్చితమైన యజమాని మరియు స్వాధీనదారని ప్రకటించాల్సిందిగాను, మరియు పర్యవసానంగా ప్రతివాదులు, వాళ్ల మనుషులు, ఏజెంట్లు, ప్రతినిధులు, పరిచారకులు మరియు పనివాళ్లు వగైరాలను స్వాధీనంలోను, అనుభవంలోను ఉన్న దావా ఆస్తిలో ఏవిధంగాను జోక్యం కలిగించుకోకుండా నిరోధించాలని మరియు పర్యవసాన ఇంజక్షను, ప్రతివాదులను వాళ్ల మనుషలను దావా షెడ్యూలు ఆస్తిని అన్యాక్రాంతం చేయడం గాని, అమ్మడం గాని లేక, ఏదైనా రుణభారం కల్పించడం గాని మరియు దావా షెడ్యూలు ఆస్తిని ఏ రూపంలోనైనా లావాదేవీలు జరపడం గాని చేయకుండా నిరోధించాలన్న ఉత్తర్వులు ఇవ్వాలన్న అభ్యర్థనతో పాటుగా వాది వ్యాజ్యం దాఖలు చేశాడు. ఆ దావాలోనే, దావా షెడ్యూలు ఆస్తిలో కలగజేసుకోకుండాప్రతివాదులని నిరోధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా కోరుతూ వాది ఐ.ఏ.నెం.537/2015 దాఖలు చేశాడు. ట్రయల్ కోర్టు ఇరువర్గాలు సమర్పించిన పత్రాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించి యధాతధ స్థితిని మంజూరు చేస్తూ దావా పరిష్కారమయ్యేంత వరకు ఇరు వర్గాలను ఆ ఉత్తర్వులను పాటించాల్సిందిగా ఆదేశించింది.ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ 3 నుండి 6 వరకు గల ప్రతివాదులు ప్రస్తుత అప్పీలు దాఖలు చేశారు. యధాతధస్థితి *ఉత్తర్వుల కారణంగా*వాళ్లు నిర్మాణాలు చేపట్టడానికి ఎలా ముందు వెళ్లాలో తెలియడం లేదని, ఒకవేళ దావా పరిష్కారమయ్యేంతకు నిర్మాణాలను అనుమతించకపోతే, వాళ్లకి సరిదిద్దలేని నష్టం కలుగుతుందని వాళ్లు కోర్టుకు నివేదించారు. అందువల్ల ట్రయల్ కోర్టు మంజూరు చేసిన సదరు మధ్యంతర ఉత్తర్వుల *నిలిపి వేత*ఆదేశాలు చేయాల్సిందిగా అభ్యర్థించారు.

3. అఫిడవిట్టులోని అప్పీలుదారుల వివాదగ్రస్త విషయాలతో విభేదిస్తూ ప్రతివాది/వాది కౌంటర్ దాఖలు చేశాడు.

4.ప్రతివాది/వాది తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ అప్పీలు దారులు లాభ భాగాలు (ఈ క్విటీలు) క్లెయిమ్ చేయము అని, దావాలో వాదికి జయం కలిగిన పక్షంలో అని అంగీకార పత్రం ఇవ్వాల్సింది గాను మరియు అలాగే దావా పెండింగులో వుండగా ఆస్తిని అన్యాక్రాంతం చేయము అంటూ అంగీకరించాల్సింది గానూ సూచించాడు.న్యాయవాది ఇంకా వాదనలు వినిపిస్తూ ఈ దావా తర్వాత అక్రమ నిర్మాణం మరియు మున్సిపల్ అధికారుల ఉదాసీనతను సవాలు చేస్తూ డబ్ల్యు.పి.నెంబరు.5588/2016 దాఖలైందని మరియు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపాలిటిని ఆదేశిస్తూ ఆ రిట్ పిటిషన్ అనుమతించబడిందని వెల్లడించాడు.

5. అప్పీలుదారుల తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ సదరు రిట్ పిటిషన్లో అప్పీలుదారులు పార్టీలు కారని మరియు రిట్ పిటిషన్ లో వెలువడిన ఉత్తర్వుల గురించి వాళ్లకు తెలియదని నివేదించాడు.న్యాయవాది ఇంకా వాదనలు వినిపిస్తూ ఒకవేళ దావాలో వాదికి జయం కల్గిన పక్షంలో అప్పీలు దారులు ఏవిధమైన ఈ క్విటీలు క్లెయిమ్ చేయరని మరియు దావా పెండింగులో ఉండగా ఆస్తిని అన్యాక్రాంతం చేయడం జరగదని నాలుగో అప్పీలుదారు ఇతరుల తరపున కూడా అఫిడవిట్టు దాఖలు చేశాడని వివరించాడు.

6.ఇరు పక్షాల వాద ప్రతివాదులు పరిశీలించిన పిమ్మట అప్పీలుదారులు ఇచ్చిన హామీ నమోదు చేయడమైనది.అఫిడవిట్టు లో అందరి *తరపున నాలుగో*అప్పీలుదారు ఇచ్చిన హామీని పొందుపరిచిన నేపధ్యంలో దిగువ కోర్టు వెలువరించిన యధాతధస్థితి ఉత్తర్వులు రద్దు చేయడమైనది.

7. హామీ అఫిడవిట్టులోని నిబంధనలననుసరించి యధాతధస్థితిని అనుసరించాలని జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేస్తూ ఈ సివిల్ మిస్లేనియస్ పిటిషన్ పరిష్కరిస్తూ తీర్పు వెలువరించడమైనది.అయినా సంబంధిత అధికారులు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకునేందున ఈ ఉత్తర్వులు అడ్డంకి కాదు. ఖర్చులు లేవు.

వివిధ పిటిషన్లు ఈ అప్పీలులో ఏవైనా పెండింగ్ లో ఉంటే వాటిని ముగించడమైనది.

ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

**తేదీ: 01-04-2016**